

మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి.. అందుకే దేవుడు మీద కానీ మహానుభావుల మీద కానీ ఆధారపడవద్దు

- బీఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 136 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (05-03-2023) | పేజీలు : 7

# జనసేన కోసం ఇప్పటం నిలబడింది.. ఇప్పటం కోసం జనసేన నిలబడుతుంది

- ముఖ్యమంత్రి తన బలం మొత్తం ప్రయోగించి గ్రామాన్ని ఇబ్బంది పెట్టడమేంటి?
- సీఎం మెప్పు కోసమే స్థానిక ఎమ్మెల్యే, యంత్రాంగం తాపత్రయం
- అంత కక్ష సాధించడానికి ఇప్పటం గ్రామస్తులు చేసిన తప్పేంటి?
- ఇప్పటంలో జనసేన నాయకుల అక్రమ అరెస్టుల్ని ఖండిస్తున్నాం.
- మంచి పాలన చేయమని గెలిపిస్తే ముష్టి పాలన చేస్తున్నారు.
- వైసీపీ ప్రభుత్వాన్ని పారద్రోలేందుకు పవన్ కళ్యాణ్ కంకణబద్ధులై ఉన్నారు.
- రాజమండ్రిలో మీడియాతో జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



**రాజమండ్రి, (జనస్వరం) :** ముఖ్యమంత్రి తన బలం మొత్తం ఉపయోగించి ఒక గ్రామ ప్రజల్ని ఇబ్బందిపెట్టడం ఆశ్చర్యం కలిగిస్తోందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. అంత కక్ష సాధించడానికి ఇప్పటం గ్రామస్తులు చేసిన తప్పేమిటో చెప్పాలని నిలదీశారు. ముఖ్యమంత్రి మెప్పు కోసం స్థానిక శాసన సభ్యుడు, అధికార యంత్రాంగం పోలీసుల సాయంతో జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చిన ఇప్పటం గ్రామం మీద కక్ష సాధిస్తున్నారని ఆరోపించారు. సంఘీభావం తెలిపేందుకు వెళ్లిన 80 మంది జనసేన నాయకుల్ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన జనసేన నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయకుంటే పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్త నిరసనలు చేపడతామని హెచ్చరించారు. శనివారం సాయంత్రం రాజమండ్రిలో ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా చెక్కులు అందచేశారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ "ఇప్పటం గ్రామంలో ఉదయం నుంచి నడుస్తున్న డ్రామా ముఖ్యమంత్రి పైశాచికానందం కోసం, ఆయన మెప్పు కోసం అనుచర గణం చేస్తున్న ప్రయత్నాలు అందరికీ అర్ధం అవుతున్నాయి. 4 వేల నుంది జనాభా ఉన్న గ్రామంలో 80 అడుగుల రోడ్డు ఉంటే అది చాలదని 120 అడుగులు చేస్తామంటూ వేధిస్తున్నారు. ఇప్పటం గ్రామస్తులు జనసేన పార్టీ ఆవిర్భావ సభకు భూమి ఇచ్చారు కాబట్టి వీరంతా జనసేన అభిమానులు.. పవన్ కళ్యాణ్ పక్షాన నిలబడ్డారు. వీరికి జనసేనకు సంబంధం ఉంది కాబట్టి ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో కక్షపూరితంగా చేస్తున్న కార్యక్రమం ఇది. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.. ఇప్పటం కూల్చివేతలతో ముఖ్యమంత్రి వైఖరి ఎలాంటిదో రాష్ట్ర ప్రజలకు అర్ధం కావాలి. ఇప్పటం ఒక చిన్న గ్రామం. కుల మతాలకు అతీతంగా బతికే గ్రామంలో చిచ్చుపెట్టాలని చూస్తున్నారు. ఇప్పటం సంఘటనల నేపథ్యంలో వారికి సంఘీభావం తెలిపేందుకు జనన్న నాయకులు, కార్యకర్తలు వెళ్తుంటే వారిని అడ్డుకుని అరెస్టు చేశారు.

**ఇప్పటంవాసులూ.. ధైర్యంగా ఉండండి. .**

ఇప్పటం గ్రామానికి, అక్కడ ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రతి జనసేన సభ్యుడికి ఉంది. ఇప్పటం గ్రామస్తులు ధైర్యంగా నిలబడండి. ఇప్పటం గ్రామం జనసేన కోసం నిలబడింది. మనం ఆ గ్రామ ప్రజల కోసం నిలబడాలి. నిండు మనసుతో జనసేన ఆవిర్భావ సభ కోసం మీరు భూమి ఇచ్చారు. అద్భుతంగా సభ నిర్వహించాం. మీకు మాటిస్తున్నాం. మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని రాష్ట్రం నుంచి పారద్రోలేందుకు పవన్ కళ్యాణ్ కంకణం కట్టుకుని నిలబడ్డారు. మేమంతా మీకు అండగా నిలబడతాం. మీకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకుంటాం. కొద్దిసేపటి క్రితం గుంటూరు జిల్లా ఎస్పీతో మాట్లాడాము. పోలీసులు ఇక మీదట ఇప్పటం గ్రామంలోకి రారు అని ఆయన హామీ ఇచ్చారు. అధికార యంత్రాంగానికి మద్దతు ఇవ్వమని చెప్పారు. ఎస్పీని మరోసారి కోరుతున్నాం. ముందుగా అరెస్టు చేసిన జనసేన అభిమానులు, నాయకుల్ని విడిచి పెట్టండి. మా నాయకుల్ని విడుదల చేయకుండా ఇబ్బంది పెడితే రేపటి రోజున రాష్ట్ర వ్యాప్తంగా జనసేన శ్రేణులంతా కలసి శాంతియుతంగా నిరసన తెలియచేస్తాం.

**వైసీపీ శాసనసభ్యుల అరాచకాలు గుర్తుపెట్టుకుంటాం**

ప్రభుత్వ దౌర్జన్యాలు మితిమీరిపోతున్నాయి. దేవాలయంలో ఉన్నవారిని తాళాలు పగులగొట్టి ఈడ్చుకెళ్లారు. మహిళల్ని ఈడ్చుకెళ్లారు. కొన్ని వీడియోలు చూస్తే ఆశ్చర్యం కలిగిస్తోంది. దేని కోసం కక్ష సాధింపు. మంచి పరిపాలన అందించమని 151 స్థానాల్లో గెలిపిస్తే సమయం మొత్తం ఇలాంటి ముష్టి కార్యక్రమాల కోసం వృథా చేస్తున్నారు. ఇది దుర్మార్గం. ఇటువంటి చర్యల్ని ఖండిస్తున్నాం. రాబోయే రోజుల్లో కచ్చితంగా జనసేన ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నాం. వైసీపీ శాసన సభ్యులు చేస్తున్న అరాచకాలు గుర్తు పెట్టుకోండి. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ ప్రజల పక్షాన బలంగా నిలబడుతుంది. ప్రభుత్వ చర్యల్ని ఎండగట్టి తీరుతుంది.

**ఇచ్చిన గౌరవాన్ని నిలబెట్టుకోలేకపోయారు.**

రాష్ట్రంలో పెట్టుబడులు సదస్సు జరుగుతున్న నేపథ్యంలో పెట్టుబడులు పెట్టడానికి

వివరాలు 4 లో ...


# ఇప్పటంలో మళ్లీ మొదలైన కూల్చివేతలు..







**తాడేపల్లి (జనస్వరం) :** గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటంలో మళ్లీ కూల్చివేతలు ప్రారంభమయ్యాయి. ఇంటి ప్లాన్లను అతిక్రమించి ప్రహరీ గోడలు నిర్మించారని అధికారులు వాటి కూల్చివేత ను చేపట్టారు. 12 ఇళ్ల ప్రహరీ గోడలను నగర పాలక సంస్థ అధికారులు రెండు జేసీబీల సాయం తో కూలగొట్టారు. కూల్చివేతలను అడ్డుకొంటూ గ్రామస్థులు నిరసన వ్యక్తం చేయడమే కాకుండా ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికీ నిరసనల మధ్యే సిబ్బంది కూల్చివేతలను కొనసాగించారు. ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీగా పోలీసులు మోహరించారు. గ్రామ సరిహద్దుల్లో పహారా పెట్టారు. గ్రామంలోకి వచ్చేవారిని తనిఖీ చేసి, వారి వివరాలను నమోదు చేసుకొని గ్రామంలోకి అనుమతిస్తున్నారు. ఆటో, బస్సు సౌకర్యం కూడా లేని గ్రామంలో 70 అడుగుల రోడ్డును విస్తరించి ఏం సాధిస్తారని గ్రామస్థులు వాపోతున్నారు. జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు నరసింహారావు నివాసాన్ని కూల్చేందుకు ప్రయత్నిం చగా కాసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్థానికులు తీవ్రంగా ప్రతిఘటించడంతో ప్రహరీ వరకే కూల్చే సి వదిలేశారు. నగరపాలక సంస్థ అధికారుల చర్య లకు కొంతమంది ముందస్తుగా న్యాయస్థానం నుంచి స్టే ఆర్డర్లు తెచ్చుకున్నారు.



## ఎడిటోరియల్

# అరాచక అతి విశ్వాసం!

"ఏందయ్యా సెక్రట్రీ... ఇవాళ మన ప్రోగ్రామ్స్ ఏంటి?"

"బహిరంగ సభ ఉందండయ్యా..."

"ఎంత దూరంలో?"

"రెండు కిలోమీటర్ల దూరంలోనేనండయ్యా..."

"మరి ఏర్పాట్లు చేశావా?"

"సిద్ధమండయ్యా. కారు రెడీ చేశానండయ్యా..."

"ఏం సెక్రట్రీవయ్యా నువ్వు? కారేంటయ్యా కారు? హెలీకాప్టర్ పెట్టలేకపోయావా?"

"సార్... మరీ రెండు కిలోమీటర్ల దూరానికి హెలీకాప్టర్ పెడితే బాగుండదేమోనండయ్యా. ఆనక విమర్శలొస్తే చెప్పలేదంటారని..."

"ఏడిశావ్. కారు మీద వెళితే ఒళ్లు హూనం అయిపోతుంది కదయ్యా?"

"అవునండయ్యా. మర్చిపోయాను. అసలే మన పాలనలో రోడ్లు దరిద్రంగా ఉన్నాయండి. గర్భిణీని తీసుకెళ్తుంటే ఆసుపత్రికి వెళ్లేలోగానే డెలివరీ అయిపోతుందయ్యా. ఎక్కడ ఏ వాహనం గోతిలో పడి యాక్సెస్ రాడ్డు విరిగిపోయి ఆగిపోయిందో తెలియదండయ్యా. ఎప్పుడేం ప్రమాదం జరిగిందో కూడా చెప్పలేమండయ్యా... అలాంటప్పుడు తమరు సామాన్యులను కలవడానికి ఆలస్యమై పోతుందయ్యా. ఇహ తమరి మనసు కలవరపడి పోతుందయ్యా. ఆ దిగులుతో ఈ రాత్రికి పాపం... మీకు నిద్ర కూడా పట్టదేమోనండి..."

"మరి ఇన్ని తెలిసిన వాడివి కారు పెట్టడమేంటయ్యా. ఏ విమానమో, హెలీకాప్టరో ఏర్పాటు చెయ్యి..."

"అలాగే సార్. కానీ చిన్న సందేహం సార్. ఇలా చిన్న చిన్న దూరాలకి కూడా హెలీకాప్టర్లు అవీ పెట్టుకుంటే ప్రజాధనం వృధా అయిపోతుందని ప్రతిపక్షాలు విమర్శిస్తాయేమోనండయ్యా..."

"హ...హ్హా...హ్హా! నీ అమాయికత్వం చూస్తే జాలేస్తోందోయ్. ఇంకా మన పాలనలో ప్రతిపక్షం అంటూ ఉందంటావా?"

"అబ్బే... ఎక్కడండీ? మనం పగ, కక్ష, కార్పణ్యాలతో అందరినీ భయభ్రాంతులకు గురి చేసేశామనుకోండి. కానీ... ఎన్నికలు దగ్గర్లోకి వచ్చేశాయి కదా అనండయ్యా..."

"అందుకనే కదయ్యా... ఇలాంటి సభలకు బయల్దేరుతుంట. లేకపోతే మన క్యాంపు ఆఫీసు నుంచే యవ్వారాలన్నీ నడిపించేస్తున్నాం కదా?"

"అవునండి... మీటలు నొక్కడాలూ, రిబ్బన్ కత్తిరించడాలూ, ప్రారంభోత్సవాలు చేయడాలూ... అన్నీ వర్చువల్‌గా జరిగిపోతున్నాయి కదండీ... కానీ అయ్యా... ఒకప్పుడు పాదయాత్ర చేస్తూ ఊరూవాడా తిరిగిన వారేనా తమరు అని ఆశ్చర్యమేస్తోందండయ్యా..."

"భలేవాడివయ్యా... మరి అప్పటికీ ఇప్పటికీ తేడాలేదూ? అప్పుడు మనకి అధికారం ఎక్కడేడిసింది? దాని కోసం మరి ఎంతయినా కష్టపడాలయ్యా. నడవడమే కాదు... అవసరమైతే డేకాలి కూడాను. మరప్పుడలా చేశాం కాబట్టే... ఆ... ఇప్పుడిలా ఊరేగుతున్నాం. ఏమంటావ్?"

"అనడానికే ముందండయ్యా... తమరి చరిత్ర సమసిపోయేదా? మాసిపోయేదా? అబ్బో... అప్పట్లో తమరి ఉపన్యాసాలు తల్చుకుంటే ఇప్పటికీ పొలమారుతుందయ్యా. ఎన్ని కల్లబొల్లి కబుర్లు, ఎన్ని మాయ మాటలు? అరచేతిలో సొరగం చూపించేశారు కదండయ్యా? జనం భలే బోల్తా పడ్డారు లెండి..."

"జాగర్తయ్యోయ్... ఉన్నమాటగా ఎక్కడా అనకు. గోడలకు చెవులుంటాయి. ఏదో నువ్వు నా ఉప్పు తిని ఎన్నాళ్ల నుంచో నా దగ్గర పడున్నావని కాస్త మనసు విప్పి మాటాడుతున్నానంతే..."

"అయ్యయ్యో... తమరు ప్రత్యేకంగా చెప్పాలటండీ... మనలో మన మాటంతే. అసలు తమర్ని చూస్తే నాకు మాచెడ్డ ఆశ్చర్యమనిపిస్తుందయ్యా. ఎలాగుండే వారు? ఎలా ఎదిగిపోయారు? ఒకప్పుడు చిన్న స్విచ్చుల కంపెనీ తప్ప ఏముండేదండీ తమ దగ్గర? అసలామాటకొస్తే ఒకానొక సమయంలో ఉన్న ఇల్లు కూడా తాకట్టు పెట్టాల్సిన స్థితి కదండీ? అలాంటిది ఆ పళంగా తమరి తండ్రిగారు కుర్చీ ఎక్కాక తమరు ఏం జమాయించారయ్యా? ఎంత తెలివి? ఎంత తెగింపు? ఎంత బరితెగింపు? ఎంత నిబ్బరం? అబ్బో... చక్రం తిప్పేశారు కదండయ్యా? తమరు పెద్ద పెద్ద కంపెనీలోళ్లతో బేరాలెట్టడం, అప్పటికప్పుడు తమరు సృష్టించిన సూట్‌కేసు కంపెనీల్లోకి ఆళ్లంతా కాసులు జమ చేయడం, ఆనక తమరి తండ్రిగోరు ఆళ్లందరికీ ఏం కావాలంటే అవి... భూములనీ, ఫ్యాక్టరీలనీ, సెజ్ లనీ, పోర్టులనీ, గనులనీ... అన్నీ శాంక్షనింగ్ చేయించేయడం... అదంతా ఓ మహా మాయండి... తల్చుకుంటే ఒళ్లు గగుర్పొడుస్తుందండి... ఒకటా రెండా చెప్పండి... లక్ష కోట్లని ఆ ఎర్రిబాగుల నిఘా సంస్థలు అంటున్నాయి గానీ... నన్నడిగితే అంతకు పదింతలు ఉండదండీ? ఆ... ఏది ఏమైనా... తమరి దగ్గర ఉంటూ ఇంతప్పటి నుంచి ఇప్పుడింత వరకు తమరు ఎదిగిన తీరు చూస్తేనండయ్యా... తప్పదియ్యా... పిచ్చెక్కిపోతుందండయ్యా..."

"ఇక చాల్లేవయ్యా... అక్కడితో ఆగు. లేకపోతే తమకంతో కళ్లు తిరిగి కింద పడేలా ఉన్నావ్. ఇదంతా చెయ్యడానికి ఎన్ని పాట్లు పడ్డానయ్యా... అదేమీ గుర్తులేదా నీకు?"

"లేకేమండయ్యా... కళ్లారా చూసినోడిని. కాలం కలిసి రాకపోయినా, దాన్ని దార్లోకి తెచ్చుకున్నారండయ్యా. అవకాశాలు రాకపోయినా వాటినీ తమరే సృష్టించుకున్నారండయ్యా... మరి అప్పట్లో నాన్నగారు ఉన్నట్టుండి కనుమరుగైపోతే ఎంత తల్లడిల్లిపోయారో నాకు తెలియదా చెప్పండయ్యా. ఆపళంగా ఆ సానుభూతిని సాకు చేసుకుని సీటు భర్తీ చేద్దామనుకున్నారు కదయ్యా తమరు? అంత్యక్రియల కన్నా ముందే సంతకాల ప్రక్రియ చేపట్టడం కళ్లారా చూశాను కదయ్యా? ఎందుకో అధిష్ఠానం బిగుసుకుపోయింది కానీ, అప్పట్లోనే తమరు కుర్చీ ఎక్కవలసిన వారేకదయ్యా? అయినా ఊరుకున్నారేంటండి? ఆ సానుభూతి చల్లారిపోకుండా... మనసులో ఏడుపును దిగమింగుకుని, జనాన్ని ఓదారుస్తానంటూ బయల్దేరినప్పుడే అనుకున్నానండయ్యా... తమరు అలాంటిలాంటి మనిషి కాదని! అధిష్ఠానం వద్దన్నా... విన్నారేంటండి? జనంలోకి దిగిపోయారు. ఆ పట్టు పట్టు పెట్టిన కాలు పెట్టినచోట పెట్టకుండా తిరిగారయ్యా. మధ్యలో ప్రతిపక్షం బెంచీల మీద కొన్నాళ్లు కూర్చున్నా, మీ కలలు వదలేదండయ్యా. ఇహ... ఆపై తమరి పాదయాత్ర చరిత్ర, ఆ తర్వాత తమరి పరిపాలన చరిత్ర... అంతా నాకు తెలిసిందే కదండయ్యా?"

"చరిత్ర సరేనయ్యా... వర్తమానం సంగతి చెప్పవేం? ఇప్పుడేమీ కష్టపడడం లేదంటావా?"

"అయ్యబాబోయ్... ఎంతమాటండి? కుర్చీ ఎక్కిన కాణ్ణుంచి తమరు పడుతున్న కష్టం అంతా ఇంతానా చెప్పండి. ఏం చేసినా ప్రజల పేరు మీదనే చేయాలా? ప్రజల కోసమేనని నమ్మించాలా? అది మామూలు కష్టమా చెప్పండయ్యా? ఒకేపు మీ మీద ఆశలెట్టుకున్న అస్మదీయులను సముదాయించాలి కదయ్యా? ఏ పథకం పెట్టినా అందులో వాళ్లకి ప్రయోజనం చూపించొద్దయ్యా? ఓ పక్క ఏం చేస్తున్నా జనం కోసమేనని నమ్మిస్తూ, మరో పక్క స్వజనానికి మేలు చేకూర్చాలంటే మాటలేంటండయ్యా? అటు చూస్తే మీడియా, ఇటు చూస్తే ప్రతిపక్షాలు, ఆ పక్కన చట్టం, ఈ పక్కన న్యాయం... ఇన్ని ప్రతిబంధకాల మధ్యన కూడా మనోళ్లకి ప్రాజెక్టులు, కాంట్రాక్టులు, వ్యాపారాలు, పదవులు, హోదాలు పందేరం చేయడమంటే కత్తి మీద సామే కదండయ్యా? సాకు చిక్కితే చాలు సాక్ష్యాలతో సహా నిజాలు రాసే పత్రికలను కాసుకోవద్దయ్యా? ఆళ్లు రాసేవన్నీ అబద్దాలంటూ ప్రజలు భ్రమించేలా సొంత పత్రికలో కథనాలు వండి వార్చొద్దయ్యా? వీలు దొరికితే విమర్శలు గుప్పిస్తూ జనాన్ని మేలుకొలిపే నికార్సయిన నేతల దిమ్మదిరిగేలా ఆంక్షలు పెట్టొద్దయ్యా? అందుకోసం చట్టాన్ని, రాజ్యాంగాన్ని అడ్డగోలుగా తిరగరాసి కాలం చెల్లిన కేసులు సైతం బనాయించాలంటే... ఎంత కష్టమో, ఎంత శ్రమో నాకు తెలియదేంటయ్యా? సమస్యల మీద శాంతియుతంగానైనా పోరాడ్డానికి ఎవరైనా బయల్దేరుతున్నారని తెలిస్తే, తెల్లారకుండానే ఆళ్లని ఇళ్లలోనే నిర్భంధం చేయడానికి ఎంత అప్రమత్తంగా ఉండాలో, ఎంత జాగ్రత్తగా పావులు కదపాలో నాకెరికే కదండయ్యా? నిరసన ప్రదర్శనలను ఉక్కుపాదాలతో అణచివేయాలంటే తమరి పాదాలెంత కందిపోతాయో, ఉద్యమాలను కాలరాయాలంటే తమరి కాళ్లెంత నొప్పి పుడతాయో అర్థం చేసుకోగలనండయ్యా. బదిలీలనో, కేసులనో సాకులెట్టి పోలీసులను, అధికారులను, ఉద్యోగులను తమ దారికి తెచ్చుకోవాలంటే తమరెంత ఒత్తిడికి గురై ఉంటారో ఊహించగలనయ్యా. ఎక్కడెక్కడ అప్పులు చేసినా, ఏ కేంద్ర పథకాల నిధులు మళ్లించినా ఆ సొమ్మును సంక్షేమం పేరు చెప్పి ఓటు బ్యాంకును కాపాడుకోవడం కోసం అప్పనంగా పంచేయడానికి మీటలు నొక్కి నొక్కి మీ చేతి వేళ్లు తీపులొచ్చేసి ఉంటాయండయ్యా. ఓ పక్క జనానికి సొమ్ములు పంచుతున్నట్టు ప్రచారం చేసుకుంటూనే, మరో పక్క ఆళ్ల దగ్గర నుంచే పన్నులని, ధరలని, ఛార్జీలని, సెస్సులని అంతకు పదింతలు గుంజుకోడానికి తెగ ఆలోచించి మీ బుర్ర వేడెక్కిపోతుందయ్యా. ఇలా ఈ మూడున్నరేళ్లలోనూ తమరు మానసికంగా, శారీరకంగా ఎంత నలిగిపోతున్నారో నేను దగ్గరుండి గమనిస్తున్నాను కదండయ్యా? అసలన్నింటికన్నా పెద్ద కష్టం మరోటుందయ్యా... ఓ పక్క ఇంత శ్రమ పడిపోతూ కూడా ఎక్కడా పైకి తేలకుండా తేలిగ్గా నవ్వుతుంటారే... అది మరొకళ్లని సాధ్యమయ్యే పనేనా చెప్పండయ్యా?"

"వార్నీ... భలే చెప్పావయ్యా. నా కష్టాలేంటో నువ్వు చెబుతుంటే నా మీద నాకే జాలేస్తోందనుకో..."

"కానీ... ఒక్క మాటండయ్యా. ఇంత వరకు తమరు పడిన కష్టం ఒక ఎత్తయ్యి, ఇక మీదట పడేది మరో ఎత్తయ్యి..."

"అవునా? మరైతే ఆ కష్టమేంటో కూడా నువ్వే చెప్పు..."

"ఏముందండయ్యా? ఎన్నికలు తరుముకొస్తున్నాయండయ్యా. రాదారి నుంచి గోదారి వరకు తమరి పాలన తీరేంటో జనం గమనిస్తున్నారండయ్యా. పాదయాత్ర నాటికీ, పాలించిన నాటికీ పొంతనలేంటో తెలుసుకుంటున్నారండయ్యా. పుచ్చుకునేదానికి, ఇచ్చేదానికి తేడాపాడాలేంటో లెక్కలేసుకుంటున్నారండయ్యా. చెబుతున్న దానికి, చేస్తున్న దానికి జరిగిందేంటో చూస్తున్నరండయ్యా. ఇప్పుడాళ్లని నమ్మించడం చాలా కష్టమండయ్యా. భ్రమల్లో ముంచి తేల్చడం మరీ కష్టమనిపిస్తోందండయ్యా. అది మాత్రం కాస్త గుర్చుంచుకోండయ్యా..."

"హ...హ్హా...హ్హా...హ్హో! సెక్రట్రీ... నువ్వెంత అమాయకుడివో మరోసారి రుజువైందయ్యా. దగ్గరగా ఉండి నా చరిత్రంతా కాచి వడబోశావు కానీ, నా నిజ స్వరూపం కానుకోలేకపోయావు. ఓసారి మనిషి మాంసం రుచి చూసిన పులి పస్తులైనా ఉంటుంది కానీ, ఇక మామూలు తిండి తినదని వినే ఉంటావు. అలాగే ఓ సారి అధికారం అందుకున్నాక నేనూరుకుంటానా? దాన్ని పదే పదే అందుకోడానికి ఎంతకైనా తెగిస్తానని తెలుసుకోలేకపోతున్నావు. చేతిలో పవరుంది. దాంతో వ్యవస్థలన్నింటినీ, సర్కసులో రింగు మాస్టరు కొరడా ఝుళిపించి పులుల్ని ఆడించినట్టు ఆడిస్తా. ఈ మూడున్నరేళ్లలో నేను చేసింది పాలన కాదయ్యా... సమాంతర పరిపాలన. సర్పంచుల నుంచి మంత్రుల వరకు అందరినీ డమ్మీల్ని చేశా. నేననుకున్నదే అందరి నోటా పలికించా. అరాచక శక్తుల్ని అడుగడుగునా మోహరించా. నోరెత్తేవాడు లేకుండా అందరినీ భయభ్రాంతుల్ని చేశా. ప్రతిపక్షానికి పక్షవాతం వచ్చేలా చేశా. ప్రశ్నించే వాడిని పత్తా లేకుండా చేశా. అడిగేవాడిని అయిపూ అజా లేకుండా చేశా. నిలదీసే వాడికి నీళ్లు పుట్టకుండా చేశా. కాదనే వాడికి కళ్లు తిరిగేలా చేశా. ఎదురు తిరగేవాడంటూ ఎక్కడా లేకుండా చేశా. ఇక ప్రజలంటావా? ఆళ్లొట్టి వెర్రిబాగులోళ్లయ్యా. అదే నా విశ్వాసం. అదే నా నమ్మకం. అర్థమైందా... హహ్హహ్హో!"

"ఆహా... అద్భుతం సార్! మీ అతి విశ్వాసానికి జోహార్! మీ అపనమ్మకానికి జోహార్!!"



# జనసేన కార్యాలయం వద్ద అర్ధరాత్రి పూట బ్యానర్లు తొలగించడం హేయమైన చర్య

**- పశ్చిమ నియోజకవర్గంలో జనసేన పార్టీని, పోతిన మహేష్‌ని చూస్తే అధికార వైసీపీకి భయం పట్టుకుంది.**

**- వారం రోజులుగా జరుగుతున్న పరిణామాలను చూసి అన్ని విషయాలలో భంగపడ్డ వెల్లంపల్లి శ్రీనివాస్ తట్టుకోలేక మా బ్యానర్లు తొలగించారు**

**- ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న మాపై కక్షసాధింపు చెయ్యాలని చూస్తున్నారు**

**- మాది గాంధేయ మార్గం.. మళ్ళీ బ్యానర్లు కడతాం**



**విజయవాడ (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ అర్ధరాత్రి పూట కుట్రపూరితంగా బ్యానర్లు తొలగించడం హేయమైన చర్య అని, పశ్చిమ నియోజకవర్గంలో జనసేన పార్టీని, పోతిన మహేష్ ని చూస్తే అధికార పార్టీకి భయం పట్టుకుందని, తెల్లవారుజామున 3.45, 4.15 మధ్య 100కు పైగా పోలీసులు, 30 మందికి పైగా వీ.ఎం.సీ సిబ్బంది వచ్చి బ్యానర్‌లు తొలగించాల్సిన అవసరం ఎంటి? అని, మా కార్యాలయం దగ్గర బ్యానర్లు, హోర్డింగులు కట్టుకుంటే ఎందుకు తొలగించారో సిపి సమాధానం చెప్పాలని, ప్రజా సమస్యలు పై పోరాటం చేస్తున్న మాపై కక్షసాధింపు చేయాలని చూస్తున్నారని, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ జనసేనను పోతిన మహేష్‌ని చూసి భయపడుతున్నారని, నగర వ్యాప్తంగా అక్రమ నిర్మాణాలు తొలగించడం చేతకాదని, జనసేన పార్టీ పశ్చిమ కార్యాలయం వద్ద బ్యానర్లు తొలగించడానికి మాత్రం అధికారులకు తీరిక సమయం దొరికిందని? అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని, అక్రమ నిర్మాణాలను కూల్చాలని, కార్పొరేషన్ కి ఆదాయాన్ని పెంచి నగరాభివృద్ధికి తోడ్పడాలి కానీ జనసేన పార్టీ బ్యానర్లు తొలగించడానికి అధికారులకు అత్యుత్సాహం ఎందుకని, అర్ధరాత్రి పూట అంత హైడ్రామా నడపడానికి కారణాలేంటో చెప్పాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన ఆలయాలలో టెండర్లలో సుమారు 600 కోట్లు అవినీతి జరిగిందని చెప్పగానే టెండర్ల రూల్స్ మార్చారని, కాపు సామాజిక మంత్రికి అగౌరవం జరిగిన సంగతి బయట పెట్టానని, వారం రోజులుగా జరుగుతున్న పరిణామాలను చూసి అన్ని విషయాలలో భంగపడ్డ వెల్లంపల్లి శ్రీనివాస్ తట్టుకోలేక బ్యానర్లు తొలగించాలని అధికారులను పంపించారని, ఇలాంటి చర్యలకు మేము బయపడమని, ఇక్కడ పాగా వేసేది జనసేన పార్టీ తరపున పోతిన మహేష్ నని అందులో సందేహంమే లేదని, పోలీసులు బాధ్యతలు విధులు ఏంటో అవి నిర్వర్తించాలని గంజాయిని నియంత్రించాలని, విజయవాడ నగరంలో ఎక్కడపడితే అక్కడ గంజాయి దొరుకుతుందని, దానిపైన అర్ధరాత్రులు రైడింగ్‌లు చేయాలని, మహిళల పైన దాడులు అధికంగా జరుగుతున్నాయని అవి నియంత్రి నియంత్రించాలని, సీతానగరంలో జరిగిన ఘటనలో ఏ1 వెంకట రెడ్డిని ఇప్పటివరకు అరెస్టు చేయలేకపోయారనీ, బ్లేడ్ బ్యాచ్ వేరంగాలను ఆపలేకపోయారని, అస్లాం లాంటి కేసులను కూడా విచారించలేకపోయారని, నేను మొదటి నుంచి చెప్పినట్టే అస్లాం హత్య అని చివరికి రుజువైందని, అధికారులు చేయాల్సిన పనులు వదిలేసి అర్ధరాత్రి పూట్ల జనసేన పార్టీ కార్యాలయం పైన దాడులు చేయడం ఏంటని? గంజాయి బ్యాచిలను, బ్లేడ్ బ్యాచ్ లను, దొంగల్ని వదిలేసి, ప్రజా సమస్యల పైన పోరాడుతున్న మా మీద,మా కార్యాలయాలు పై అర్ధరాత్రి పూట ఈ విధంగా ప్రవర్తిస్తారా అని? దీనికి విజయవాడ నగర సిపి సమాధానం చెప్పి తీరాలని, విజయవాడ మున్సిపల్ కమిషనర్ అక్రమ నిర్మాణాలు ఎక్కడైనా నిరోధించారా అని, ఆఖరికి హైకోర్టుకు వెళ్లి సమాధానం చెప్పుకునే పరిస్థితి వచ్చిందని, నగరంలో చిన్నపాటి వర్షానికి ముంపుకు గురవుతున్న ప్రాంతాల సమస్యను పరిష్కరించలేకపోయారని, ఏదో మా బ్యానర్లు తొలగించి ఏదో పెద్ద ఘన విజయం సాధించినట్టు అనుకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపైన చాలా బలంగా స్పందిస్తామని, కార్పొరేషన్ అధికారులు కళ్ళు తెరిపిస్తామని, ప్రజలకి మీ ద్వారా సమాధానం చెప్పిస్తామని, బాధ్యతలు ఏంటో మీరు చేయాల్సిన విధులు ఏంటో మా ద్వారా చెప్పించుకోవద్దని, కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని, మేము చేసే ప్రతి పోరాటంలో న్యాయం ధర్మం ఉండబట్టే ప్రతిసారి వైసీపీ, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ మా చేతిలో ప్రతిసారి ఓడిపోతున్నారని మా పోరాటాలకు మీరు తల వంచాల్సి వచ్చిందని, రాబోయే రోజుల్లో విజయవాడ లో వైసిపి అడ్రస్ ఉండదని, అక్రమంగా కేసులు కుట్రలు కుతంత్రాలు చేస్తున్న వారిపై కచ్చి తంగా వారి అక్రమాలు బయటపెట్టి కేసులు పెట్టి వారిని ఊసాలు లెక్కపెట్టేలాగా చేస్తామని, మాది గాంధేయ మార్గం.. మళ్ళీ బ్యానర్లు కడతామన్నారు.

## క్షేత్ర స్థాయిలో తిరిగి స్థానికుల కష్టాలను తెలుసుకున్న జనసేన వీర మహిళ వినుతా కోట

**శ్రీకాళహస్తి (జనస్వరం) :** క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా తొట్టంబేడు మండలం, తొట్టంబేడు పంచాయతీలోని చిలకావారి కండ్రిగలో జనసైనికులతో కలిసి ఇంటింటికీ పర్యటించి క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి వివరించారు. అలానే ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎక్కువ మంది యువత జనసేన క్రియాశీల సభ్యత్వం నమోదు చేసుకున్నారు.

ప్రధానంగా గ్రామంలోని మహిళలు జనసేన కు తెలిపిన సమస్యలు

1. ఆరు నెలలు గడుస్తున్న డ్రైనేజీ కాలువలు శుభ్రం చెయ్యకుండా గ్రామ మొత్తం డ్రైనేజీ కాలువలు చెత్త, ప్లాస్టిక్ తో నిండి దుర్వాసనతో దోమలు, ఇతర కీటకాల వలన రోగాల బారిన పడుతున్నట్టు తెలిపారు. ఎన్ని సార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని వాపోయారు.
2. గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంకు సంవత్సరాలు గడుస్తున్నా అస్సలు శుభ్రం చేయలేదని తెలిపారు.
3. స్ట్రీట్ లైట్లు పని చేయడం లేదని తెలిపారు.
4. రోజూ వారి కార్మికులు పనులు లేక, ఆకాశాన్ని అంటిన నిత్యావసర ధరలు కొనలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

గ్రామంలో సమస్యలను అక్కడి నుండే ఎంపీడీవోకి ఫోన్ లో వినుత తెలిపారు. ఎంపీడీవో తక్షణమే అధికారులను పంపి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, జనసైనికులు విజయ్ భాస్కర్, ప్రకాష్, సుబ్బు, సుబ్రమణ్యం, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## కేటీ రోడ్డు నిర్మాణం ఎప్పటికీ పూర్తవుతుందో?

**- విఎంసి అధికారులుకు జనసేన పార్టీ బ్యానర్లు తొలగించడంపై ఉన్న దృష్టి కేటీ రోడ్డు నిర్మాణంపై లేదు**



**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ స్థానిక డివిజన్ అధ్యక్షులు బత్తుల. వెంకటేష్, రెడ్డిపల్లి గంగాధర్, పొట్నూరి శ్రీనివాస్ రావులతో కలిసి కేటీ రోడ్డును సందర్శించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కేటీ రోడ్డు నిర్మాణం ఎప్పటికీ పూర్తవుతుందోనని, స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావుకి విఎంసి అధికారులకి జనసేన పార్టీ బ్యానర్లు తొలగించడంపై ఉన్న దృష్టి కేటీ రోడ్డు నిర్మాణంపై లేదని, రోజుకు ఒక గజం రోడ్డు వేసిన ఈపాటికి ఎప్పుడో పూర్తి అయి ఉండేదని, బస్సులు అంబులెన్స్ తిరిగి ఏడాది కాలమైందని, స్కూల్ పిల్లలు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, రోజువారి పనులు చేసుకునే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యాక్సిడెంట్ల విపరీతంగా జరుగుతున్నాయని, కేటీ రోడ్డు మీద వ్యాపారాలు నిల్ బార్ల వ్యాపారాలు ఫుల్ అని, కేటీ రోడ్డు కళావిహీనంగా మారిందని, కేటి రోడ్డు మీద టూలేట్ బోర్డులు విపరీతంగా కనబడుతున్నాయని, రెండేళ్ల నుంచి వైఎస్సార్సీపీ ప్రభుత్వం, విఎంసి అధికారులు ఒక ప్రధాన రోడ్డు నిర్మాణం పూర్తి చెయ్యలేకపోయారని, కేటీ రోడ్డు పూర్తిస్థాయిలో ఎప్పటికీ పూర్తయి ప్రజలకు అందుబాటులో వస్తుందో ఆ భగవంతుడికే తెలియాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత డివిజన్ అధ్యక్షులు ఆకుల రవిశంకర్, నగర కమిటీ నాయకులు మెబీనా సబిన్కర్, నరేష్, నాయకులు హనుమాన్, పిల్లా శ్రీకాంత్, పులి చేరి రమేష్, అగ్రహారపు రాజు, దాసిన జగదీష్, బావిశెట్టి శ్రీను, శివ ఆది, పవన్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## నారీస్వరం

# మహిళా దినోత్సవం

సమానత్వం కోసం, సమానమైన పనికి సమాన వేతనం కోసం, పని చేసే స్థలాలలో భద్రత కోసం, నిర్దిష్టమైన సమయపాలన కోసం, ఓటు హక్కు కోసం పిడికిలి బిగించి ఉద్యమంగా పోరాడిన మహిళా శక్తికి చరిత్రలో చెరగని ముద్ర వేసిన రోజు మార్చి 8. ఆంక్షల కంచెల అడ్డు తొలగించుకొని, ఆత్మ విశ్వాసం నింపుకొని, ఆకాంక్షల అంచులు చేరుకోవాలని శ్రమకు తగిన వేతనం, లింగ వివక్షత లేకుండా సమాన హక్కులు, పని చేసే చోట హింసకు తావు లేకుండా రక్షణ కల్పించాలని ముక్తకంఠంతో విప్లవానికి శ్రీకారం చుట్టి ప్రదర్శన నిర్వహించిన వందేళ్ల నాటి విప్లవం కాస్తా నేడు సంబరాలు చేసుకొనే దినోత్సవాలుగా మారిపోయాయి. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించిన నాటి నుండి ప్రతి సంవత్సరం ఒక నినాదంతో సామాజిక, ఆర్ధిక, రాజకీయ రంగాలలో చూపిన ప్రతిభ ఆధారంగా వారిని గౌరవిస్తుంది. ప్రతి రంగంలో మహిళల భాగస్వామ్యం, వారి హక్కుల గురించి అవగాహన కల్పించటంలో దిక్సూచిగా ఉంటుంది. నిన్నటి గతం నుండి నేటి పాఠాన్ని నేర్చుకోవటం సాధించిన విజయాల స్ఫూర్తితో అవరోధాలను దాటుకుంటూ, ఆటంకాలను ఎదుర్కొంటూ, అసహాయతలను అవలీలగా అధిగమిస్తూ తమ ఉనికి కోసం, మనుగడ కోసం, హక్కుల కోసం, ఆశయాల కోసం దిక్కులన్నీ ఒక్కటి చేసైనా నిగ్గదీసి నిలదీసే ఉక్కు మహిళలై, అవకాశాలను అందుకునేందుకు తమ అసాధారణ శక్తి సామర్థ్యాలతో, అసమాన నైపుణ్యాలతో ఏ రంగంలో అయినా తమ కీర్తి కిరీటాన్ని ఎగురవేస్తున్నారు. ఓ వైపు నేల నుండి నింగికి చేరి విజయ కేతనాలను ఎగురవేస్తూన్నా పని చేసే చోట వివక్షత, వేధింపులకు, అవమానాలకు గురవుతున్నారు. అత్యాచారాలు, అక్రమ రవాణా, హత్యలు పరిష్కారమే దొరకని సాధారణ సమస్యలుగా మారిపోయాయి. చట్ట సభల్లో మహిళల భాగస్వామ్యం 33% రిజర్వేషన్ మాటలకే పరిమితమైంది.

జీవితంలో తల్లిగా, చెల్లిగా, కూతురిగా, స్నేహితురాలిగా ఒక తరానికి ఇంకో తరానికి వారధిగా, సంస్కృతి సంప్రదాయాల సారధిగా మార్గదర్శనం చేసే ప్రతి మహిళ విజేతనే. ఎన్నో సమస్యల సుడి గుండాలను దాటుకుంటూ విజయ తీరాలను చేరే ప్రతి వనిత ఛాంపియనే. ఆకాశమే తమ హద్దుగా అన్నింటా ఆడపడుచులు ఎదగాలి. తమ కలలను సాకారం చేసుకోవాలి.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

- నారీస్వరం



(మొదటిపేజీ తరువాయి)

## జనసేన కోసం ఇప్పటం నిలబడింది.. ఇప్పటం కోసం జనసేన నిలబడుతుంది

వచ్చే వారిని స్వాగతించాలి, గౌరవంగా వ్యవహరించాలన్న ఉద్దేశంతో పవన్ కళ్యాణ్ రాజకీయ పరమైన విమర్శలు చేయమని ప్రకటిస్తే.. ఇప్పుడు కెలికింది ఎవరు? జగన్ రెడ్డి ఆయన ప్రభుత్వం కాదా? మార్చి 14న మచిలీపట్నంలో 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించబోతున్నాం. సభ కోసం అక్కడ రైతులు 34 ఎకరాల భూమి ఇచ్చారు. మరోసారి భూమి ఇచ్చిన రైతుల్ని భయభ్రాంతులకు గురి చేయడం కోసం కుట్రపూరితంగా చేస్తున్న కార్యక్రమం ఇది. ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేస్తే జనసేన పార్టీ బలపరుస్తుంది. ఇలా సైకో పాలన చేస్తున్నారు కాబట్టి ముక్త కంఠంతో ఖండిస్తున్నాం. మచిలీపట్నం ఆవిర్భావసభకు అన్ని రకాల అనుమతులు ఇస్తారని నమ్ముతున్నాం. మీడియా సమావేశం నిర్వహించే ముందు డీజీపీకి లేఖ రాశాం. స్థానిక పోలీసులు వచ్చి ఆ ప్రదేశాన్ని పరిశీలించి వెళ్లారు. అనుమతులు ఇస్తారనే భావిస్తున్నాం. అడ్డుకోవాలని చూస్తే రాజకీయంగానే బుద్ధి చెబుతాం.

**క్రియాశీలక సభ్యత్వం సామాన్యులకు చేరువైంది**

రాజమండ్రిలో ఈ రోజు దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు పవన్ కళ్యాణ్ తరపున ఆర్థిక సాయం చేసేందుకు వచ్చాం. నిన్న పశ్చిమ గోదావరి జిల్లాలో ఆరు కుటుంబాలకు రూ. 30 లక్షలు అందచేశాం. ఈ రోజు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 12 కుటుంబాలకు రూ. 60 లక్షలు చెక్కుల రూపంలో అందచేశాం. పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా స్వీకరించి ఆపత్కాలంలో వారి కుటుంబాలకు భరోసా నింపిందుకే పవన్ కళ్యాణ్ ఆలోచించి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడో విడత కార్యక్రమం అద్భుతంగా జరిగింది. పార్టీ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజానీకం కూడా అర్థం చేసుకుని జనసేన క్రియాశీలక సభ్యులుగా మారుతున్నారన్నారు. పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ పీఏసీ సభ్యులు పంతం నానాజీ, ముత్తా శశిధర్, పితాని బాలకృష్ణ, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వివిధ నియోజకవర్గాల ఇంఛార్జులు, రాష్ట్ర, జిల్లా కార్యవర్గం సభ్యులు, రాజమండ్రి, కాకినాడ నగర అధ్యక్షులు, వీర మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల మీద నిఘా పెట్టి కక్ష కడుతున్న వైసీపీ ప్రభుత్వం

**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 292వ రోజున 46వ డివిజన్ వేమగుంట వారి వీధిలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటినీ సందర్శించి సమస్యలను అధ్యయనం చేసిన కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారం దిశగా తమవంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అక్రమాలకు, అరాచకాలకు నిలయంగా మారిందన్నారు. ప్రజాదరణను రాష్ట్రాభివృద్ధిని చూపి పొందాల్సిన ప్రభుత్వం, నిత్యం ప్రజలను భయాందోళనలకు గురి చేసి అదుపులో పెట్టుకోవాలని చూస్తోందని అన్నారు. ఇంటికొక వైసీపీ వాలంటీరుని పెట్టి ప్రజల మీద నిఘా పెట్టి ఎవరైనా వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉంటే కక్షపూరిత చర్యలకు దిగుతున్నారని అన్నారు. గతేడాది జనసేన పార్టీ ఆవిర్భావ సభకు స్థలం ఇచ్చిన మంగళగిరి ఇప్పటం గ్రామస్తులను ఇప్పటికి కూడా వేధిస్తున్నారని, నేడు కూడా వారి ఇళ్ళను రోడ్డు వెడల్పు పేరుతో కూల్చే పన్నాగాలకు దిగారని అన్నారు. ఇప్పుడు జనసేన సభకు స్థలం ఇస్తున్న మచిలీపట్నం వాసులను బెదిరించే ప్రక్రియ ఇదని అన్నారు. ప్రజలపైనే కక్ష కడుతున్న ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, పవన్ కళ్యాణ్‌ని చూసి వైసీపీ యావత్తు ఇప్పటికే వణికిపోయి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, వారంతా రాబోయేది పవనన్న ప్రభుత్వమే అనే విషయాన్ని గుర్తెరిగి మసలుకోవాలని కేతంరెడ్డి వినోద్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**ఆలూరు (జనస్వరం) :** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలం చిరుమన్ దొడ్డి గ్రామానికి చెందిన బోయ బాల మద్ది అనే జనసైనికుడు ఆరెకల్‌లో పని నిమిత్తం తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ఆదోని బైపాస్ లో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా డికొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. తొలి నుంచి పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషిచేసిన బాలమద్ది మరణాన్ని చింతిస్తూ, ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తెర్నేకల్ వెంకప్ప తరపున వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినా జనసైనికులు. బలమద్ది మట్టి ఖర్చులకు వెంకప్ప, జనసైనికుల సహకారంతో రూ.15,000 వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే బాలమద్ది కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అరవింద్, బడేసబ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## షేక్ రియాజ్ మీద అనుచిత వ్యాఖ్యలు సరికాదు : జనసేన నాయకులు




**ఒంగోలు (జనస్వరం) :** ఒంగోలు లోని జనసేన పార్టీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మీడియా సమావేశం నిర్వహించిన నాయకులు, ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి చనపతి రాంబాబు మాట్లాడుతూ మెగా అభిమానులం అని చెప్పుకుంటూ, మీ నాయకుడు బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి మెప్పు కోసం మెగా అభిమానుల్లో చీలిక తీసుకొని వస్తాము అంటే ఇక్కడ ఎవరు చూస్తూ ఉండరు అని, రియాజ్ గారి గురించి మాట్లాడే స్థాయి నీదా అని, పార్టీలో ఉన్నప్పుడు నువ్వు పార్టీ నీ అడ్డం పెట్టుకొని ఏం సంపాదించావో అవి కూడా చెప్తే అందరూ తెలుసుకుంటారని, పార్టీని జిల్లాలో నడిపిస్తూ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతున్న మా అధ్యక్షులు షేక్ రియాజ్‌ని ఇంకోసారి విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారన్నారు. ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్ మాట్లాడుతూ అభిమానాన్ని జిల్లాలో అమ్ముకున్న వ్యక్తివి నువ్వు, అలాంటి నువ్వా మా అధ్యక్షులు రియాజ్ గాని విమర్శించేది. ఒంగోలులో ప్రజా సమస్యల మీద పోరాడుతూ షేక్ రియాజ్ నాయకత్వంలో జనసేన పార్టీ బలంగా ముందుకు వెళుతుంది. అటువంటి ఈ తరుణంలో సుబ్బారావు గుప్తా వ్యవహారాన్ని డైవర్ట్ చేయటానికి ఎవరి మెప్పు పొందటానికి నువ్వు ఇలాంటి చౌక్ బారు మాటలు మాట్లాడుతున్నావ్, ఇన్నాళ్లు ఓపిక పట్టాం, ఇంకా చూస్తూ ఊరుకునేది లేదు ఇక్కడ ఎవరు గాజులు తొడుక్కొని లేరు, నీకు సేవాదళ్ పదవి రియాజ్ ఇవ్వకపోతే నువ్వు ఎక్కడ ఉండేవాడివి, టిడిపి వాళ్లకి పార్టీని అమ్మేశారని అన్నావు. నువ్వు ఏమైనా మీడియేషన్ చేసావా, చేస్తే ఆధారాలతో నిరూపించు అంతేగాని ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడటం మానుకో అని అన్నారు, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో జిల్లాలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించిన వ్యక్తి రియాజ్ అని, అలాంటి వ్యక్తి మీద ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడటం మానుకోవాలని, ఎంతోమంది ఉన్నా సేవాదళ్ కోఆర్డినేటర్ పదవి నీకు ఇచ్చారు, అప్పుడు నువ్వు ఎంత ప్యాకేజీ ఇచ్చావు అని, ఏం అసలు చేయొచ్చు గాని అది హుందాగా ఉండాలని, ఇంకోసారి ఇటువంటి మాటలు మాట్లాడితే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర ప్రధాన కార్యదర్శి బొర్ర వాసు, ఒంగోలు నగర కార్యదర్శి మని, కార్యక్రమాల కమిటీ సభ్యులు బొందిల మధు తదితరులు పాల్గొన్నారు.

## వస్త్ర వ్యాపారుల జీవితాల్లో వెలుగులు నింపుతాం : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 289వ రోజున 46వ డివిజన్ పణతుల వారి వీధిలో నిర్వహించారు. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వస్త్ర వ్యాపారం పై ఆధారపడ్డ అనేక కుటుంబాలు ఉన్నాయన్నారు. కోవిడ్ సమయంలో ఏర్పడిన సంక్షోభం నేటికీ అనేక కుటుంబాలను పట్టి పీడిస్తోందన్నారు. ప్రభుత్వం ఎటువంటి సాయం చేయకపోవడంతో అప్పులు చేసి కుటుంబాన్ని లాక్కొచ్చే వారే ఎక్కువుగా ఉన్నారన్నారు. కార్పొరేట్ వస్త్ర దుకాణాలు పెరిగిపోవడం వీరి ఉనికికే ప్రమాదంగా మారిందన్నారు. కాలానుగుణంగా మారుతున్న ట్రెండ్‌లకు తగ్గట్లు వీరు నిలదొక్కుకోవాలంటే ప్రభుత్వం ఋణ సాయం చేయాలని, కానీ వైసీపీ ప్రభుత్వం ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టే పనిలో, అమ్మే పనిలో ఉంది తప్పించి వ్యాపారస్తులకు బ్యాంకుల నుండి రుణాలను ఇప్పించే పరిస్థితులో లేదని అన్నారు. నెల్లూరు నగరంలో ఇలాంటి వ్యాపారులందరూ పడుతున్న కష్టాలను తాను పవనన్న ప్రజాబాటలో కళ్ళారా చూస్తున్నానని, ప్రతి ఒక్కరి సమస్యను వింటున్నానని, ప్రజలందరి ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో నెల్లూరు సిటీలో గెలిచేది తామేనని, పవనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి

**ఆముదాలవలస (జనస్వరం) :** మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్రావు అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో రీజనల్ డైరెక్టర్ పి.నాగరాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలో సుమారు 250 పైచీలుకు చెరువులు ఉన్నాయని వాటిలో సగానికి సగం ఇప్పటికే కబ్జా అయ్యాయని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే పట్టణంలోని మున్సిపాలిటీ నిర్మించిన కూరగాయల మార్కెట్ ముందు బాగాన అధికార పార్టీ కార్యకర్తలు స్థలాలను ఆక్రమించి బడ్డీలను ఏర్పాటు చేశారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆక్రమించి ఏర్పాటు చేసిన బడ్డీలను ఇప్పటికే అద్దెలకు కూడా ఇచ్చేశారని వాటిని వెంటనే అక్కడి నుంచి తొలగించాలని కోరారు. సుమారు 20 సంవత్సరాలుగా అదే స్థలంలో తోపుడుబల్లును ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తున్న పేదలను తరిమేసి అక్రమార్కులు బడ్డీలను ఏర్పాటు చేశారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కాలువలపై బడ్డీలను ఏర్పాటు చేయడం వలన మురుగునీరు పోయే దారి లేక దోమలు విజృంభించి ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని దృష్టికి తీసుకువెళ్లారు. సావధానంగా విన్న ఆర్‌డి బడ్డీలను వెంటనే తొలగించాలని కమిషనర్ అప్పలనాయుడును ఆదేశించారు. ఈ సందర్భంగా రామ్మోహన్రావు ఆర్‌డి నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.



జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - **9642067900**

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl

# బంగారు నగల వ్యాపారులకు వైసీపీ ప్రభుత్వంలా ఇబ్బందులు కల్గించం

## కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 285వ రోజున 46వ డివిజన్ మండపాలవీధిలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరంలో బంగారు నగల దుకాణాలకు నెలవు మండపాలవీధి అని అన్నారు. మారుతున్న కాలంలో కార్పొరేట్ జ్యువెలరీ సంస్థలతో పోటీ ఎదుర్కోవడం ఇక్కడి బంగారు వ్యాపారులకు ఒక సవాలు అయితే వైసీపీ ప్రభుత్వ ఆగడాలను భరించడం మరొక సవాలుగా మారిందన్నారు. కోవిడ్ సమయంలో ఇక్కడి వ్యాపారులను వైసీపీ ప్రభుత్వంలోని నేతలు ఎన్ని ఇబ్బందులకు గురి చేశారో, వ్యాపారులందరూ ఒక యూనియన్‌లా మారి ఆ సమస్యలపై ఎలా పోరాడారో నగర ప్రజలందరూ చూసారన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో రాబోయేది పవనన్న ప్రభుత్వం అని, తమ గుర్తు గాజు గ్లాసు ఎంత పారదర్శకంగా ఉంటుందో, అంతే పారదర్శకతతో పవన్ కళ్యాణ్, తాము ఉంటామని, నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచాక నెల్లూరు బంగారు నగల తయారీ, అమ్మకాలను వ్యాపారులు ఎవ్వరికీ భయపడ కుండా, స్వేచ్ఛగా నిర్వహించుకునేలా అందరికీ తోడుగా నిలుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకి అండగా నిలుస్తాం

## కేతంరెడ్డి వినోద్ రెడ్డి




**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 287వ రోజున 46వ డివిజన్ కాకర్ల వారి వీధిలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నూతనంగా తీసుకోవడానికి, రెన్యూవల్ చేసుకోవడానికి గడువు ముగుస్తోందని, ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క వాలంటీరుకి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఏ ఒక్క కార్యకర్తని కూడా విస్మరించమని, రాత్రి పగలు తేడా లేకుండా వారికి ఏ సమయంలో ఏ అవసరం పడినా తోడుగా ఉంటూ అండగా నిలుస్తామన్నారు. పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిగా చేసుకొనే మన యజ్ఞానికి ప్రజలందరి ఆశీస్సులు సంపూర్ణంగా ఉన్నాయని, రాష్ట్రానికి కాబోయే సీఎం పవనన్నే అని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసైనికునికి మెడికల్ ఇన్సూరెన్స్ అందజేత



**ధర్మవరం (జనస్వరం) :** ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం మరవపల్లి గ్రామానికి చెందిన క్రియాశీలక సభ్యుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జనసైనికుడు ముక్కర రంగారెడ్డి నివాసానికి వెళ్లి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పంపించిన రూ.35,367ల మెడికల్ ఇన్సూరెన్స్ చెక్కును రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి అందజేసారు. భవిష్యత్తులో కూడా తప్పకుండా జనసేన పార్టీ అన్ని విధాలుగా వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చి అలాగే ప్రతి ఒక్క జనసేన పార్టీ కార్యకర్త క్రియాశీలక సభ్యత్వ నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. అనంతరం తాడిమర్రి మండల పార్టీ నాయకులతో పర్యటించి గ్రామ సమస్యలపై చర్చించారు.

# పామిడి జనసైనికుల ఆత్మీయ సమావేశం

**పామిడి (జనస్వరం) :** జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ అధ్యక్షతన, జనసేన పార్టీ పామిడి మండల అధ్యక్షుడు ధనుంజయ ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి జనసేన పార్టీ పామిడి మండల నాయకులు, జనసైనికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు జనసేనాని పవన్ కళ్యాణ్ కార్యకర్తల శ్రేయస్సు కోసం ఎంతో ఆలోచించి చేపట్టినటువంటి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని కార్యకర్తలకు మరింత చేరువ చేస్తూ, ప్రతి ఒక్క కార్యకర్త క్రియాశీలక సభ్యత్వాం చేయించుకునేలా, వారికి క్రియాశీలక సభ్యత్వం ముఖ్య ఉద్దేశాన్ని వివరించి పవన్ కళ్యాణ్ సంకల్పానికి బలం చేకూర్చేలా కలసికట్టుగా పని చేసుకుంటూ ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా పని చేయాలని, జనసేన పార్టీలో నాయకులు కార్యకర్తలు అనే భేదభావం ఉండదని, ప్రతి ఒక్కరు పార్టీ కోసం పనిచేసే నిస్వార్థ సైనికులు మాత్రమే అని, జనసేన పార్టీ కార్యకర్తలకు అండగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని పవన్ కళ్యాణ్ కార్యకర్తల శ్రేయస్సే, జనసేన శ్రేయస్సుగా భావిస్తారని తన కార్యకర్తల కోసం ఎందాకైనా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటారని మనం కూడా అలాగే అందరం కలిసికట్టుగా జనసేనాని ఆశయ సాధన కోసం పని చేద్దామని తెలియజేశారు.. జనసేన పార్టీ పామిడి మండల అధ్యక్షులు ధనుంజయ గారు మాట్లాడుతూ ఇక మిగిలి ఉన్నది రెండు రోజులే కాబట్టి కచ్చితంగా ప్రతి కార్యకర్తకు క్రియాశీలక సభ్యత్వాన్ని చేయించేలా అందుకు అనుగుణంగా ఈ రెండు రోజులు పూర్తి సమయాన్ని కేటాయించి పనిచేయవలసిందిగా మండల నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, సూచించారు, కార్యకర్తలకు క్రియాశీలక సభ్యత్వాన్ని చేయించడం ద్వారా జనసేన పార్టీ సత్తా తెలియజేయాలని క్రియాశీలక సభ్యత్వం చేయించుకున్నటువంటి కార్యకర్తలకి రానున్న రోజుల్లో పార్టీ పదవులు అందుతాయని, మనం చేసే ప్రతి పనిలో పవన్ కళ్యాణ్‌ని దృష్టిలోపెట్టుకుని కలిసికట్టుగా పని చేసుకుంటూ ముందుకు వెళ్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుత్తి మండల అధ్యక్షులు చిన్న వెంకటేశ్వర్లు మరియు గుంతకల్లు చిరంజీవి యువత అధ్యక్షులు పాండు, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, జనసేన పార్టీ మండల కార్యదర్శి రామాంజనేయులు, సూర్యకుమార్, లాలుస్వామి, పెన్న ఓబులేసు, ఖాజావలి, తాడిపత్రి సిద్దు, సురేష్, రోషన్ జమీర్, భాస్కర్ గౌడ్, ధన, అబ్దుల్, జనసైనికులు పాల్గొన్నారు.




# పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేద్దాం

## జనసేన వీర మహిళ ఎరుకుల పార్వతి



**నంద్యాల (జనస్వరం) :** జనసేన పార్టీని బలోపేతం చేయడానికి కలిసికట్టుగా పనిచేద్దామని జనసేన వీర మహిళల ఎరుకుల పార్వతి అన్నారు. జనసేన పార్టీ బలపేతం కోసం కృషి చేయాల్సి ఉంటుందని 2024 దృష్టిలో ఉంచుకుని కనీసం ఎనిమిది నెలలు పాటు పార్టీ బలపేతం కోసం కృషి చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి గ్రామంలో సమస్యలు ఉన్నాయి. ప్రతి కార్యకర్త గ్రామాల్లో పరిస్థితులు తెలుసుకుంటూ, నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ బలపేతం కోసం కలిసి పని చేయాల్సి ఉందని పార్టీని గ్రామస్థాయిలోకి బలాపేతం చేయాల్సి ఉంటుందన్నారు. పవన్ కళ్యాణ్ చేసిన ప్రతి కార్యక్రమం ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సి ఉంటుందని 2024 దృష్టిలో ఉంచుకుని కనీసం ఎనిమిది నెలలు పాటు పార్టీ కార్యక్రమాలు చేస్తూ ప్రజలతో మమేకం అవ్వడం వల్ల 2024లో మన జనసేన పార్టీ బలపడుతుందని అందరం కలసి కట్టుగా పని చేస్తూ నియోజకవర్గంలో జనసేన జండా ఎగురవేద్దామన్నారు.

# మహేష్ కారు టైరులో గాలి తగ్గిన పరుగులు పెట్టిస్తాం

**- జనసేన పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు, న్యాయవాది ఎం హనుమాన్, 37 డివిజన్ అధ్యక్షులు సిగనం శెట్టి రామగుప్త, బీసీ నాయకులు జాగు సూరిబాబు, జనసేన పార్టీ నాయకులు బండి శ్రీనివాస్**

**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ కార్యాలయం దగ్గర బ్యానర్లు తొలగించడం ఎంతవరకు న్యాయమని మేము ప్రశ్నిస్తున్నామని జనసేన పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు మరియు న్యాయవాది ఎం హనుమాన్, 37 డివిజన్ అధ్యక్షులు సిగనం శెట్టి రామగుప్త, బీసీ నాయకులు జాగు సూరిబాబు, జనసేన పార్టీ నాయకులు బండి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోతిన మహేష్ ఆఫీస్ దగ్గర ఆదివారం అర్ధరాత్రి 20 మంది మున్సిపల్ సిబ్బంది 100 పైగా పోలీసులు వచ్చి బ్యానర్లు తొలగించడం కరెక్ట్ కాదని, వైసీపీ ఒక రౌడీ పార్టీ అని తెలియజేశారు. వీఎంసీ అధికారులకు అక్రమంగా కట్టే నిర్మాణాలు తొలగించిన ధైర్యం దమ్ము లేదు, వెల్లంపల్లి శ్రీనివాస్ చేసే చిల్లర రాజకీయాలు పోలీసులు, అధికారులు పూర్తి మద్దతుతో వాళ్లకు పని చేస్తున్నారన్నారు. వెల్లంపల్లి శ్రీనివాస్ కి ఓటమి ఖరారు అయిందని, దానికి నిదర్శనమే ఈ సంఘటన అని, ఇలాంటి చిల్లర రాజకీయాలు ఎక్కడన్నా చెయ్ గాని పోతిన మహేష్ మీద చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. 2024లో ఎమ్మెల్యే కాబోతున్న పోతిన మహేష్ మీద నీ నీచమైన రాజకీయం చేస్తే ఇంకా సహించేది లేదని వారు అన్నారు. పోతిన మహేష్ కార్ టైర్లు గాలి తగిన ఇంటికి వచ్చి కొడతామని హెచ్చరించారు.




# విద్యార్థులకు పరామర్శ



**తణుకు (జనస్వరం) :** పట్టణంలోని మున్సిపల్ స్కూల్లో మధ్యాహ్నం భోజన పథకంలో ఫుడ్ పాయిజన్ కావడం వల్ల సుమారుగా 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై తణుకు గవర్నమెంట్ హాస్పిటల్లో చేరారు. విషయం తెలుసు కున్న తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ఆ విద్యార్థులను పరామర్శించి ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించాలని, దీనికి కారణమైన వారిని శిక్షించాలని వాళ్ళ కాంట్రాక్ట్ రద్దుచేసి అర్హులైన వారికి కాంట్రాక్ట్ అందజేయాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గం పార్టీ నాయకులు కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కలువాయి మండలంలో జనసైనికుల పల్లె బాట

**నెల్లూరు (జనస్వరం) :** పర్లకొండ గ్రామంలోకి వెళ్లి అక్కడున్న ప్రజలతో మమేకమై వాళ్లకి జనసేనపార్టీ సిద్ధాంతాల్ని, ఆశయాలను, పవన్ కళ్యాణ్ చేపట్టిన కార్యక్రమాలను, క్రియాశీలక సభ్యత కార్యక్రమాన్ని అక్కడున్న ప్రజలకు వివరించడం జరిగింది. క్రియాశీలక సభ్యత్వం వల్ల కలుగు ప్రయోజనాలను ప్రజలకు తెలియపరచి అక్కడున్న ప్రజల చేత సభ్యత్వం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీరామ్ వెంకటపతి, సుంకు రామ కిషోర్, నరేష్, రామకృష్ణ, శ్రీహరి, వీర మహిళ ప్రవళిక పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**చీపురుపల్లి (జనస్వరం) :** మెరకముడిదాం మండలం గరుగుబిల్లి గ్రామంలో ఒక నిరుపేద కుటుంబం లక్ష్మి చాలా ఏళ్లుగా ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొంటుంది కొన్ని నెలలు క్రితం ఇల్లు కూడా కాలిపోయింది ప్రభుత్వం నుంచి ఏ సహాయం అందలేదు. ఈ విషయాన్ని తెలుసుకొని మండల అధ్యక్షులు రౌతు. కృష్ణవేణి జనసేన నాయకులు జనసైనికులు ఆ గ్రామం వెళ్లి ఆమెకు ధైర్యం చెప్పి త్వరలో మీకు ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు..! ఇచ్చిన మాట ప్రకారం జనసేన పార్టీ మెరకముడుదాం మండల తరపున అధ్యక్షులు కృష్ణవేణి, జనసైనికులు చేతుల మీదుగా రూ.30,000 అందజేశారు. అలాగే ఇల్లును నిర్మించుకోవడానికి సరిపడా సిమెంటు ఇసుక చీపురుపల్లి మండల అధ్యక్షులు విసవిగిరి. శ్రీనివాసరావు మరియు కాపుసంబాం జనసైనికులు ఇంటికి సరిపడా ఇటుకను అందించారు. మీకు జనసేనపార్టీ ఎప్పుడూ అండగా నిలబడుతుందని ఆమెకు హామీ ఇచ్చారు. అదేవిధంగా అమె కుటుంబానికి క్రియాశీల సభ్యత్వం కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రౌతు.కృష్ణవేణి, మండల నాయకులు రౌతు.నాయడు, రాగోలు.రామకృష్ణ, అగురు. వినోద్ కుమార్ ఐటీ కో-ఆర్డినేటర్, పి.సత్యనారాయణ, ధనుంజయ, లెంక. జగదీశ్, సీతంనాయుడు, ఆ గ్రామ జనసైనికులు చీపురుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు తీగల.శంకరరావు, కోటి,కిషోర్ కుమార్, బాకూరి. శ్రీను, ముళ్ళు.జగదీష్, చందక.బాల, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు జనసేన మద్దతు

**రాజంపేట (జనస్వరం) :** నియోజకవర్గ పరిధిలోని టి.సుండుపల్లి మండల పరిధిలో భాగంపల్లి గ్రామపంచాయతీ కుప్పగుట్టపల్లిలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకై ఎమ్మార్పీఎస్ నాయకులు మహాదేవ, ఎంఎస్పీ నాగరాజ ఆధ్వర్యంలో చేపట్టిన మహాపాదయాత్రకు జనసేనపార్టీ తరపున మద్దతు తెలిపారు. జనసేన నాయకులు రామ శ్రీనివాస్, అంబేడ్కరీస్ట్ ఫలం నాగేంద్ర జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల పార్టీల మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి కేడర్‌లో పలువురు రాజకీయ నేతలు, రామంజులు, విశ్వనాథన్ నాయక్, మనోహర్, యువకులు, గ్రామస్థులు, ప్రజలు పాల్గొన్నారు.



# పంట బోదె పూడికను తొలగించాలి

### ఏలూరు జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు డిమాండ్



**ఏలూరు (జనస్వరం) :** నగర పాలక సంస్థ 18వ డివిజన్ వంగాయగూడెంలో ఉన్న పంట బోదె పూడికను తొలగించాలని జనసేన ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో గత నెల 6వ తేదీన ధర్నా చేసిన సంగతి విధితమే. కృష్ణ కెనాల్ నుండి బాపెస్టు వారి పేట, గొల్లాయగూడెం, వంగాయ గూడెం, సుబ్రహ్మణ్యం: కాలనీ మీదుగా పోణంగికి వెళ్లే పంట బోదె ను మురికి బోదెగా మార్చేశారని, వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిశుభ్రత అనేది లేకుండా పోయింది. ముఖ్యంగా ఈ డివిజన్లో ఈ పంట బోడె పూర్తిగా చెత్త వ్యర్థాలతో నిండిపోయింది. ప్రక్కనే ఉన్న నుయ్యి సైతం పాడైపోయింది. స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల నానికి, మేయర్‌కి, కమిషనర్‌కి, సిబ్బందికి మీడియా రూపంలో ఈ విషయాన్ని బహిర్గతం చేశామని, స్థానిక ఎమ్మెల్యే, మేయర్, డివిజన్ కార్పొరేటర్ గాని 18వ డివిజన్ మురుగు కాలువ సమస్యను పెడచెవును పెట్టారు. ఈ డివిజన్లోని పారిశుధ్య సమస్యలు పరిష్కరించని పక్షంలో తామే స్వచ్ఛందంగా మురుగును తొలగించే కార్యక్రమానికి ఆచరణకు దిగుతామని అధికార పార్టీ నేతలను, అధికారులను హెచ్చరించారు. అయినా వారిలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో చిత్తశుద్ధి లోపించిందని, త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని నగరపాలక సంస్థ కమీషనర్ జిల్లా కలెక్టర్ వివరించినట్లు జనసేన పార్టీకి లేఖ పంపి చేతులు దులుపుకున్నారు కానీ 18వ డివిజన్‌లో పంటబోదే మురుగు కాలువ సమస్య పరిష్కారం కాలేదు.. ఈ నెల 7వ తేదీలోగా ఈ డివిజన్లో పంట బోదే మురుగు కాలువలో తూడును తొలగించకపోతే తామే స్వయంగా మురుగును తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు. ఈ సమస్యకు తక్షణమే పరిష్కారం చేయాలని జనసేన తరపున డిమాండ్ చేస్తున్నామని రెడ్డి అప్పలనాయుడు అన్నారు. ముక్కు పిండి ప్రజల నుండి పన్నులు వసూలు చేస్తున్న నగరపాలక సంస్థ అధికారులు పంట కాలువలోని పూడికను తొలగించక పోవడంతో డివిజన్లో ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ప్రజల వద్ద నుండి జీతాలు తీసుకుంటున్న అధికారులు, గౌరవ వేతనం తీసు కుంటున్న మేయర్, ప్రభుత్వ ధనంతో లక్షల్లో జీతాలు తీసుకుంటున్న ఎమ్మెల్యే 18వ డివిజన్ సమస్య లపై ముఖం చాటేయడంపై నాయకులకు డివిజన్ ప్రజల ఆరోగ్యంపై ఉన్న శ్రద్ధ ఏ పాటిదో ప్రజలకు అవగతమైందన్నారు. ఎస్సీలు, ఎస్టీలు ఎక్కువ సంఖ్యలో ఉన్న ఈ డివిజన్ సమస్యలపై తక్షణమే సమస్యలకు పరిష్కారం చేయాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ నెల 6వ తేదీ వరకు మీకు గడువు ఇస్తున్నాం. లేని పక్షంలో 7వ తేదీ నుండి జనసేన పార్టీ తరపున ఆ మురికి కాలువలోని వ్యర్థాలను తొలగిస్తామని జనసేన పార్టీ నుండి హెచ్చరిస్తున్నామన్నారు. ఇప్పటికైనా మీకు చలనం ఉంటే బాధ్యత ఉంటే ప్రజల ఓటుతో గద్దెనెక్కిన మీకు నైతిక విలువలు అనేవి ఉంటే ఇప్పటికైనా స్పందించాలని లేనిపక్షంలో ఈ విషయాన్ని జనసేన పార్టీ సీరియస్‌గా తీసుకుని తామే తొలగింపునకు స్వచ్ఛందంగా డివిజన్ ప్రజలను కలుపుకొని మురుగు తొలగింపునకు పూనుకుంటామని హెచ్చరించారు.

# బడ్డీలను వెంటనే తొలగించాలి - వినతి పత్రం అందజేత



**ఆముదాలవలస (జనస్వరం) :** పురపాలక సంఘ పరిధిలోని అధికార వైసీపీ పార్టీ నాయకులు కూరగాయల మార్కెట్ వద్ద ఆక్రమించుకుని ఏర్పాటు చేసిన బడ్డీలను వెంటనే తొలగించాలని జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్రావు అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం జనసైనికులతో కలిసి ఆక్రమణకు గురైన కూరగాయల మార్కెట్ ముందర ఏర్పాటు చేసిన బడ్డీలను పరిశీలించారు. ఇక్కడే కొన్ని సంవత్సరాలుగా వ్యాపారం చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నామని నాయకుల అనుచరులు బడ్డీలు ఏర్పాటు చేయడంతో తమను అక్కడ నుండి దూరంగా వెళ్లిపోవాలని ఆదేశిస్తూ బెదిరిస్తున్నారని వర్తకులు ఆయన ముందు వాపోయారు. అనంతరం పాలబంద చెరువు వద్ద ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి - టిడిపి రెండు పార్టీలు ఒకే తాను ముక్కలని మామా అల్లుళ్లు కలసి ప్రభుత్వ స్థలాలను తమ అనుచరులకు దారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. కొన్ని సంవత్సరాలుగా రోడ్డుపైనే పొట్టకూటి కోసం తోపుడు బళ్ళుతో వ్యాపారం చేసుకుంటూ తమ జీవనాన్ని గడుపుతున్న పేదల పొట్టకొట్టి వైసీపీ అనుచరులకు బడ్డీలను కట్టబెట్టడం సమంజసం కాదని వెంటనే తొలగించి పేదలకు ఆ బడ్డీలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని చెరువులు సగానికి సగం కబ్జాకు గురయ్యాయని భావితరాలు ఎలా బ్రతకాలని అధికారులను ప్రశ్నించారు. రానున్న ఎన్నికలలో వైసిపి టిడిపిలను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అధికారులు స్పందించి బడ్డీలను తొలగించకపోతే తాము కూడా బడ్డీలను ఖాళీ స్థలాలలో పెట్టుకుంటామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కె.అప్పలనాయుడుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు గణేష్, కోటి, తవిటి నాయుడు, గోవింద్, రాము, రాజు, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# పరదాలు లేకుండా ప్రజల మధ్య తిరగగలవా జగన్ రెడ్డి : గునుకుల కిషోర్

**నెల్లూరు (జనస్వరం) :** 175 కాదు ఒక్క నియోజకవర్గంలో అయినా పరదాలు లేకుండా ప్రజల మధ్య తిరగగలవా జగన్.. విశ్వసనీయత తర్వాత సంగతి గాని ఒకటో తారీకు ఉద్యోగస్తులకు జీతాలిచ్చావా జగన్.. అంటూ జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 175 నియోజకవర్గాల్లో ఒక్క నియోజకవర్గంలో కూడా పరదాలు లేకుండా తిరగలేని జగన్ విశ్వసనీయత గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. దేవుని దయతో చల్లని ఆశీస్సులతో బిడ్డ జగన్ 175 కు 175 సాధిస్తానని సోది చెప్పారు. అనంతరం ఊగిపోతూ ప్రతిపక్షాల వ్యూహాల అర్థం కాక సవాళ్లు విసిరారు. మేము కూడా పార్టీ తరపున సవాలు విసురుతున్నా 175 నియోజక వర్గాలలో ఒక్క దానిలో నైనా పరదాలు సెక్యూరిటీ లేకుండా తిరగ గలవ జగన్. విశ్వసనీయత అంటే మైకును కొట్టడం బటన్ నొక్కడం కాదు సీబీఐ దత్తపుత్ర. నమ్మకం సంపాదించుకోవటం అని ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలు చేసి నిలబెట్టుకోవడం చేతకాని మీరు ఆ మాట అనటానికి అనర్హులు. మీ బాబాయ్ హత్య



కేసులో కుటుంబ సభ్యులకే లేని నమ్మకం ప్రజలకు మీ మీరెక్కడ ఉంది. యువతను జాబ్ కాలండర్ ఇవ్వక యువతనూ మోసం చేసిన జగన్, ఉద్యోగస్తులు సిపిఎస్ రద్దు చేస్తానని మోసం చేసిన జగన్, ఒకటో తారీకు కాదు పదో తారీకు కూడా జీతాలు ఇవ్వలేని జగన్ మున్సిపల్ ఉద్యోగస్తులు వేతనాలు ఇవ్వలేని జగన్, ఇబ్బందికర పరిస్థితుల్లో రైతులను రుణాలు ఇవ్వలేని జగన్, టార్గెట్‌గా పెట్టి పింఛన్లు, సంక్షేమ పథకాలు ఎత్తేస్తున్న జగన్ విశ్వసనీయత గురించి మీరే మాట్లాడాలి. జిల్లాలో ఇప్పటికే 10 నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు మీకు అడ్డం తిరగడంతో లేనిపోని కేసులతో ఇబ్బంది పెడుతున్న మీరు విశ్వసనీయత గురించి మాట్లాడడమే విడ్డూరం. పార్టీలో ఉండగా ఏ పని చేసినా నేరం కాదు పార్టీని వదిలితే నేరంగా పరిగణించబడే జగన్ విశ్వసనీయత ఇదే. 175 నియోజకవర్గాల తర్వాత సంగతి మా 10 నియోజకవర్గాల్లో శాంతిబంధాలు కొరవై ఎవడు ఎవడిని పొడుస్తాడు, ఎవడు ఎక్కడ చంపుతారనే బెంబెలెత్తి పోతుంటే మీ మీద విశ్వసనీయత ఎలా ఉంటుంది జగన్. ప్రతి పార్టీకి ఒక ప్రణాళిక ఉంటుంది. దాని ప్రకారం ఎక్కడ పోటీ చేయాలో మేట చూసుకుంటాం అది మీకు అనవసరం. ఎన్నికల ముందు లేనిపోని హామీలతో ప్రజలను ముద్దాడుతూ తిరిగిన జగన్ పరదాలు లేకుండా ఒక్క నియోజకవర్గంలో అయినా తిరగగలడా అని మేము అడుగుతున్నాము. రాజధాని,అభివృద్ధి ఊసులు గాలికి వదిలిన జగన్ ముందు తమ నేతల విశ్వాసాన్ని కోల్పోకుండా చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అక్రమార్జన పదవికాంక్ష ధ్యేయంగా వ్యవహరిస్తున్న ఈ జగన్మోహన్ రెడ్డిని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పి ప్రజలందరూ ఇంటికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, కంథర్, షాజహాన్, ప్రశాంత్ గౌడ్, హేమంత్ యాదవ్,ప్రసన్న, వర్షన్, వెంకీ, ఖలీల్, పవన్ కళ్యాణ్, హరి, మౌనీష్, రాజా, ప్రతాప్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మనిషిని చీకట్లో నుంచి వెలుగులోకి తీసుకెళ్ళే సాధనమే విజ్ఞానం..




**విజయనగరం (జనస్వరం) :** అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు (బాలు), క్లబ్ కార్యదర్శి కోయ్యాన లక్ష్మణ్ యాదవ్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా గురజాడ స్కూల్, కరస్పాండంట్, ఎం.స్వరూప విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనిషిని చీకట్లో నుంచి వెలుగులోకి తీసుకెళ్ళే సాధనమే విజ్ఞానం అని, సి.వి. రామన్ కాంతి కిరణాలపై పరిశోధన చేసి 'రామన్ ఎఫెక్ట్' కనుగొని మొదటి నోబెల్ బహుమతి సాధించిన మహానుభావుడు సి.వి.రామన్ అని, జీవితంలో సైన్సు ప్రాముఖ్యత ప్రజలకు అవగాహన.. విజ్ఞాన శాస్త్రాన్ని నేటి విద్యార్థులకు అందించడం నిజమైన జాతీయ విజ్ఞాన దినోత్సవమని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం వందలాది విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ శాస్త్రవేత్తల జీవిత చరిత్రను డాక్యుమెంటరీ రూపంలో తెరపై చూపించారు. కార్యక్రమంలో గురజాడ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు పూడి శేఖర్, విజ్ఞాన ఉపాధ్యాయులు పి.రమేష్, అనేకమంది విద్యార్థులు, గురజాడ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పచారి సరుకుల కాంట్రాక్టర్ పై అంత ప్రేమ ఎందుకు..

**- దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశాలను బేఖాతరు**

**- చెత్త బుట్టలో వేసిన దేవాదాయ కమిషనర్ హరి జవహర్ లాల్**

**- దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఉత్సవ విగ్రహమా?**



**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ తన కార్యాలయం నుంచి విడుదల చేసిన వీడియోలో మాట్లాడుతూ పచారీ సరుకుల టెండర్ విషయంలో దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశాలను బేఖాతరు చేసి చెత్త బుట్టలో వేసిన దేవాదాయ కమిషనర్ హరి జవహర్ లాల్ 10 కోట్ల రూపాయలు నిబంధన మార్చకుండా పచారీ సరుకుల టెండర్ ను మూడు విభాగాలుగా చేయకుండా అవే టెండర్లు ను కొనసాగించి టెండర్లను ఖరారు చేసి రివర్స్ టెండర్రింగ్ ప్రొసీజర్ ను మొదలుపెట్టిన శ్రీశైలం దేవస్థానం ద్వారకా తిరుమల దేవస్థానాలని, పచారీ సరుకుల కాంట్రాక్టర్ మణికంఠ ఎంటర్ప్రైజెస్ పై ఎండోమెంట్ శాఖ ఉన్నత అధికారులకు అంత ప్రేమ ఎందుకని, మేము విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కాంట్రాక్టర్లు అక్రమాలు గురించి ప్రశ్నిస్తే దానికి స్పందించిన నిబంధనలు మారుస్తామని కొట్టు సత్యనారాయణ విలేకరుల సమావేశంలో చెప్పారని, అయినా కూడా దేవాదాయ శాఖ అధికారులు మంత్రి కొట్టు సత్యనారాయణ మాట బేఖాతరు చేశారని, మంత్రి కొట్టు సత్యనారాయణ ఉత్సవ విగ్రహమా లేక మాజీ దేవాదాయ శాఖ మంత్రి మాటలే ఇంకా ఆ శాఖలో చెల్లుబాటు అవుతున్నాయా సీఎం సమాధా నం చెప్పాలని, గత ఏడాది హరి జవహర్ లాల్ ఆవు నెయ్యి టెండర్ విషయంలో నాణ్యతా ప్రమాణం పాటిస్తూ తక్కువ ధరకు టెండర్ వేయాలని సర్క్యులర్ జారీ చేశారని, మరి 500 నుంచి 600 కోట్ల రూపాయలు విలువైన పచారీ సరుకుల టెం డర్ విషయంలో ఇలాంటి సర్క్యులర్ ఎందుకు జారీ చేయలేదో సమాధానం చెప్పాలని, పచారీ సరుకుల కాంట్రాక్టర్ వద్ద నుంచి కమిషనర్ పెద్ద ఎత్తున ముడుపులు తీసుకున్నారేమో అని అనుమానం వస్తుందని, ఇప్పటికే ఈ విషయంపై స్పందనలో మేము వినతి పత్రం ఇచ్చామని, స్పందించకపోతే హైకోర్టుకు వెళ్లిన పోరాడుతామని హెచ్చరించారు.

# మద్దాలి గిరి, ముస్తఫా శాసన సభ్యత్వానికి రాజీనామా చేయాలి

**- గుంటూరు అర్బన్ జనసేన పార్టీ డిమాండ్**



**గుంటూరు, (జనస్వరం) :** గంజాయి మత్తులో మైనర్ యువకులు చేసిన హత్యలకు నైతిక బాధ్యత వహిస్తూ గుంటూరు పశ్చిమ, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మద్దాలి గిరి, మహమ్మద్ ముస్తఫా వెంటనే తమ శాసనసభ్య త్వానికి రాజీనామా చేయాలని జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధికార ప్రతి నిధి ఆళ్ళ హరి డిమాండ్ చేశారు. మద్యం, గంజాయి మత్తులో దొంగలు చేసిన హత్యలకు, దాడులకు నిరసనగా జనసేన పార్టీ గుంటూరు నగర అధ్య క్షుడు నేరేళ్ళ సురేష్ ఆదేశాల మేరకు గురువారం హిమని సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ రాక్షస పాలన - మాకొద్దు, ఈ అరాచక పాలన - మాకొద్దు, ఈ అసమర్ధ పాలన - మాకొద్దు గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ కావాలంటే - ఈ జగణాసురుని పాలన పోవాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన బటన్ నొక్కటానికే పరిమితమైందని విమర్శించారు. రాత్రి పది దాటితే ప్రజలు బయట తిరగాలంటేనే భయపడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాల వ్యాపారంలో కొందరు వైసీపీ నేతలే భాగస్వామ్యులుగా ఉండటం హేయమ న్నారు. వక్కపొడి దొరికినంత సులువుగా గంజాయి పొట్లాలు దొరుకుతున్నా పోలీసులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. నగర శివారు ప్రాంతాల్లో పరిస్థితులు ఇంకా దారుణంగా ఉంటున్నాయని పోలీసులు ఈ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసు వ్యవస్థ లో వైసీపీ నేతల మితిమీరిన జోక్యం సరికాదని నగర ఉపాధ్యక్షులు కొండూరి కిషోర్, చింతా రాజు అన్నారు. ఇప్పటికైనా గంజాయి, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాలపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని కోరారు. పరిపాలన చేతకాని ఒక అసమర్ధుని పాలనలో రాష్ట్రం అతలాకుతలం అవుతుందని నగర ప్రధాన కార్యదర్శిలు యడ్ల నాగ మల్లేశ్వరరావు, ఆనంద్ సాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందచేయాలని వారు డిమాండ్ చేశారు. తొలుత వీర మహిళలు మల్లీశ్వరి, కవిత, ఆషా, అరుణలు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు, డివిజన్ కమిటీ అధ్యక్షులు, జనసైనికులు పాల్గొన్నారు.

# ప్రజల ఆదరణ మరువలేనిది : కేతంరెడ్డి



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 290వ రోజున 46వ డివిజన్ హెడ్ పోస్ట్ ఆఫీస్ వీధిలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ప్రజలు తమను అపూర్వంగా ఆదరిస్తున్నారు కనుకనే పవనన్న ప్రజాబాట కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా 290 రోజులుగా జరుగుతోందన్నారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్ష ప్రజల్లో బలంగా ఉందని, అది ప్రస్ఫుటంగా కనిపిస్తోందన్నారు. త్వరలో 300 రోజుల మైలురాయికి ఈ కార్యక్రమం చేరుకోనుందని, ఇన్ని రోజుల తమ పయనంలో నగరంలోని ఒక్కో ప్రాంతంలో అక్కడి సమస్యలను అధ్యయనం చేసి అవకాశం దక్కిందని, ఒక్కో ప్రాంతం సాంద్రత అవగతం అయ్యిందన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో నెల్లూరు సిటీలో గెలవబోయేది తామేనని, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో నెల్లూరు నగరాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం జగన్ మాటలు మాత్రం హాస్యాస్పదం

**కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 288వ రోజున 46వ డివిజన్ ఆచారి వీధిలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ రెడ్డి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ని ఉద్దేశించి మాట్లాడిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. 175కి 175 గెలుస్తాం, మాకెవరూ పోటీ కారని మాట్లాడే సీఎం జగన్ రెడ్డి ఇప్పుడెందుకు ఆందోళన చెందుతున్నారన్నారు. ఒంటరిగా పోటీ చేయడమా, పొత్తులతో పోటీ చేయడమా అనేది తమ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇష్టమని, మా వ్యూహాలు మాకున్నాయన్నారు. రాష్ట్రం మొత్తాన్ని అవినీతిమయం చేసిన సీఎం జగన్ రెడ్డి పవన్ కళ్యాణ్ని ఉద్దేశించి నీతి సూక్తులు మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉందని, సీఎం జగన్ రెడ్డి ఆ నీతి వాక్యాలను తమ ఎమ్మెల్యేలకు చెప్పి వారి అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. అసలు జనసేన పార్టీ తమకు పోటీనే కాదని చెప్పే వైసీపీ ఇప్పుడెందుకు ఆతృత చూపుతున్నారని, పవనన్నని చూసి ఎందుకు వణుకుతున్నారన్నారు. 175కి 175 కాదు కదా ఇప్పుడున్న ప్రభుత్వ వ్యతిరేకతలో కనీసం 17 ఎమ్మెల్యే సీట్లు కూడా వైసీపీకి రావని, ఇదే వాస్తవమని, దిస్ ఈస్ వాస్తవం అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**రాజంపేట (జనస్వరం) :** మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో చెయ్యేరు వరద బాధితునికి రాజంపేట అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జీ మలిశెట్టి వెంకట రమణ ఆర్థిక సహకారంతో జనసేన ప్రతినిధులు, చెయ్యేరు వరద బాధిత కుటుంబానికి పోషణ కోసం రూ. 20 వేలు, ఇంటి నిర్మాణం 75 వేలు అందజేశారు. ఈ సందర్భంగా 2021 సెప్టెంబర్ నెలలో చెయ్యేరుకు వరద పోటెత్తడంతో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయింది. పరివాహక ప్రాంతాలు, అపార ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లింది. ఇందులో శివారెడ్డి అనే బాధితుడు ఇండ్లు, పశువులు, భూమి సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలాడు. కొడుకు, కూతురుతో కలిసి చిన్న తాత్కాలిక ప్లాస్టిక్ పట్టల ఇంటిలో జీవనం గడిపేవాడు. అధికార పార్టీ నేతలను, అధికారులను అందరిని కలిసినా ఎవరూ సహాయం చేయక పోవడంతో రాజంపేట జనసేన ఇంచార్జీ మలిశెట్టి వెంకట రమణ నేనున్నాను అనే భరోసా వచ్చి సహాయం అందించారు. ఇందులో భాగంగా కుటుంబ పోషణ కోసం గతంలో రూ. 25 వేల రూపాయలు ఇవ్వగా, ఇంటి నిర్మాణం కోసం రూ. 75 వేలు బుధవారం మలిశెట్టి వెంకట రమణ రాయల్ ప్రతినిధులు అందజేశారు. గతంలో రూ. 25 వేలు మరోసారి రూ. 75 వేలు ఆర్థిక సాయం ఇవ్వడంపై బాధిత కుటుంబం హర్షం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు కత్తి సుబ్బరాయుడు, జనసేన నాయకులు భాస్కర పంతులు, చెక్ డ్యామ్ వెంకటయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమంలో బీసీలపై వైసీపీ నాయకుల గుండాయిజం

**- పోలీస్ స్టేషన్‌కి అతి సమీపంలో రెచ్చిపోయిన వైసీపీ గూండాలు**

**- నా బీసీలు అంటూనా్నా సీఎం జగన్.. కానీ పశ్చిమంలో పదునైన ఆయుధాలతో బీసీలను పొడుస్తున్న వైసీపీ నాయకులు**



**విజయవాడ, (జనస్వరం) :** స్థానిక 48వ డివిజన్ ఆంజనేయ వాగు సెంటర్‌పై భాగంలో అఖిల్‌పై జరిగిన దాడి బీసీలపై శుక్రవారం వైసిపి నాయకులు చేసిన దాడిగానే పరిగణించాలని, పోలీస్ స్టేషన్ కి కూతవేటు దూరంలో ఉన్న వైసిపి నాయకులకి ఏమాత్రం భయం లేకుండా అధికార మదంతో రెచ్చిపోయి బీసీలను ఇష్టానుసారం కొట్టి, దాడి చేసి, పదునైన ఆయుధాలతో పొడిచారని, బాధిత వర్గానికి చెందిన ఎనిమిది మందిని పోలీస్ స్టేషన్లో సాయంత్రం ఐదు గంటల వరకు ఉంచి ఆ తర్వాత విడుదల చేయడం ఏమిటని, అరెస్టు చేయాల్సింది దాడి చేసిన వైసీపీకి చెందిన నాయకులను అని, తక్షణమే ఈ ఘటనపై విజయవాడ పోలీస్ కమిషనర్ స్పందించాలని బీసీలకు అండగా నిలబడాలని అధికార వైసీపీ గుండాల నుంచి రక్షణ కల్పించాలని, ఈ దారిలో పాల్గొన్న అధికార వైసీపీకి చెందిన ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేసి నిష్పక్షపాతంగా పోలీస్ శాఖ వ్యవహరించాలని, బాధితులకు అండగా నిలవాలని, అదేవిధంగా జనసేన పార్టీ తరఫున బాధితులకు అండగా నిలబడతామని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ తెలియజేశారు.

# పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

**నెల్లూరు (జనస్వరం) :** నగరంలోని స్థానిక పొదలకూరు రోడ్డు బేతల్ విలాంగణి స్కూల్ నందు జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కేకే ఆదేశాల మేరకు పాఠశాల నందు ఆర్థిక ఇబ్బందులతో విద్య సాగిస్తున్న సంధ్య, స్రవంతి, విద్యార్థినిలకు చేయూతగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రూ. 20 వేల ఆర్థిక సాయాన్ని ఇద్దరు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల కొరకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. తదనంతరం వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు భవిష్యత్తులో పేద విద్యార్థులకు జనసేన పార్టీ అన్ని రకాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పవన్ కళ్యాణ్‌కు అభినందనలు తెలియజేశారు. తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నగర అధ్యక్షులు సుజయ్ బాబు, కొట్టే వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రమేష్, ఆదిశేషయ్య, కుమార్ షాకీర్, భీమ, స్కూల్ ప్రిన్సిపల్, విద్యార్థులు పాల్గొన్నారు.

